# అనవసరుడు

[ ఎస్. వి. రఘునాధరావు ]

●

[మీ యోగక్షేమ సమాచారాలు మీవారికైనా అంతగా అవసరముండవుగాని అనవసరునికిమాత్రం అవసరముంటాయి. అనవసరున్నిగురించి యెన్నో ఉదాహరణములున్నాయి మచ్చుకి యీ క్రిందివి చూడండి...]

●

మీరప్పుడప్పుడు రైల్లో ప్రయాణముచేస్తూ వుంటారు, మీరెక్కడికి వెల్తున్నారండి అంటూ అనవసరుడు వచ్చి మీప్రక్కసీటుమీద కూర్చుంటాడు. ఆయనప్రశ్నకు జవాబుగా మీరు పలాన వూరికండీ అంటారు.

అంతటితో ఆ పెద్దమనిషి వూరుకుంటాడా? మీరక్కడికి ఎందుకెల్తున్నారండి? మీవూరదేనా? మీకు వివాహమైందా? పిల్లలెందరండి? ఆఫీసు పనేమన్నావుందా? లేక వర్తకులా? యీలానే ఎన్నోప్రశ్నలు ఉక్కిరిబిక్కిరిగా మీపైని విసురుతాడు. మరి ఇంటర్ క్లాసవుతె మీ టిఫిన్‌లో గూడా అర్థభాగం కాజేస్తాడు మిమ్మల్ని స్నేహితులుగా జేసుకొని. ఈ అనవసరమహాశయున్నెవరు అడిగేవారు లేకపోయికాని, మీరెక్కడికివెళ్తే ఆయనకెందుకు, మీ వివాహము, మీ పిల్లలు, మీ ఉద్యోగము యిత్యాదులతో ఆయనకు పనేముంది? మీకు ఆయనకు ఏలాటి సంబంధం లేనప్పుడు అనవసర ప్రసంగమెందుకూ అంటాను?

సాధారణంగా మీరు సినిమాలకు వెళ్తూవుంటారు అక్కడ ఓ అనవసరుడు ప్రత్యక్షమవుతాడు, జనము జాస్తిగా వుందండి. మీరెన్నిటికెట్లుతీస్తారు? వీలైతె నాకోటి తీసుకరండి? మన తెలుగు ఫిలిం ప్రపంచములో చిలుకా గోరింకల్లాగనటించే హీరో హీరోయన్‌లే లేరండి, పాతేటి వానకొట్టినట్టు ప్రశ్న మీద ప్రశ్న కురిపిస్తాడు మీపై. మీకు ఆయన ప్రవర్తన అంతగా నచ్చకున్నా ఏదో సమాధానం జెప్పి తప్పించుకొంటారు. ఒకవేళ మీరు మర్యాదగా మాట్లాడారా? సినిమా పూర్తిఅయ్యేవరకు మిమ్మల్ని వదలనేవదలడు.

మీరు వార్తాపత్రిక ఏజంటువద్ద ఓ దినపత్రిక కొంటారు, దుకాణంనుంచి తిరిగి ముందుకు అయిదడుగులు వేస్తారనుకోండి, మీకప్పుడు అనవసర చక్రవర్తి దర్శనమిస్తాడు, గుడ్‌మార్నింగ్ బ్రదర్స్ యీ రోజు న్యూస్ ఏమిటి అసలు నన్నడిగితె ఇంగ్లీషు పత్రికలు వ్రాసినట్టు మన తెలుగు పత్రికలు వ్రాయవండి, క్షమించాలి ఓ అరనిముషము పత్రిక చూపి


50 సం॥లుగా ప్రఖ్యాతిజెందిన

**మదనమంజరి**
మాత్రలు

ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్ఖలితము, ధాతుచెడుపులు, వీటికి ఉత్కృష్టమైనగుణమును ఇచ్చును. ఇది రక్తమును. వీర్యమును అధికపఱచి దేహమునకుఉత్సాహమునుకలిగించును. డబ్బీరు.1.

**రమణవిలాసిని**
వటికా

కామశక్తిని వృద్ధిపరచి శీఘ్రపతనమును నిలిపి ఎల్లరకును సంభోగములో నిజమైన, క్షేమకరమైన తృప్తినొందించు పరమఔషధము. డబ్బీ రూ. 1.

మదనమంజరిఫార్మసి, 184, చైనాబజారు మదరాసు

విశాఖపట్టణము: నీలము అండ్ కో. మెయిన్‌రోడు.
కర్నూలు: కె. యస్. కోసిగి అండు సన్స్.
భీమవరము: తటవర్తి నారాయణమూర్తి అండ్ సన్సు.
తాడికొండ: నేటివు డాక్టరు పానకాలుగారు.
అనంతపురము: వై. సాంబయ్య జార్జిపేట.

స్తారండి. మీరు మర్యాదకి సరే దానికేం చూడండి అంటారు, ఆ పెద్దమనిషి అరనిముషము అటుంచి అర్ధఘంటవరకు పత్రిక పూర్తిగా తిరగవేస్తాడు అతను డబ్బుపెట్టి కొన్నట్టు ఆయన చదివేవరకు మీరు రోడ్డుమీద పచారుచేస్తూ వుండవలసిందే.

మీరు బస్ స్టాండ్ వద్ద బస్సుకొరకు వేటు చేస్తూ నిలుచుంటారు. అక్కడ గూడా మళ్ళీ అనవసర మహాత్ముడే ప్రత్యక్షం. బస్సుకొరకాండి నిరీక్షణ అరనిముషములో వస్తుందిలెండి అంటాడు మీకై మహాఉపకారంజేస్తూ. మీరు అతనికి సమాధానం చెబుతారు. ఆయన మళ్ళీ మొదలెడుతాడు ఏమండోయ్ మహాత్మున్ని ప్రభుత్వంవారు వదిలే సూచనలేమి కనుపించడంలేదే? జిన్నాగారి ధోరణీ అసలు నాకు బోధపడదండి? ప్రస్తుతం అన్నిరంగాల్లో గూడా మనవారికే జయము కలుగుతుందట? మిల్లుగుడ్డలకు సర్కారువారు ధర తగ్గించారటకదూ? రాఫిలిం రాగానే వాహినివారు యోగివేమన తీస్తారుట? ప్రపంచము సంగతులన్నీ మీ సలహాతో జరుగుతున్నట్టే అడుగుతాడు ఆమహానీయుడు. మీరు ఆయన తిరుగుడుప్రశ్నలకు నిజంగా నవ్వుకుంటారు. ఒకతట్టు అనవసరులతో మనకు కష్టము నష్టము గలిగితే మరోతట్టు సుఖము లాభము గూడా కలుగుతుంది. చూడండి నేనొకసారి ఢిల్లీకి వెళ్ళాను. అక్కడి హిస్టారికల్ భవనాలు చూడ్డానికని. అక్కడ నేను బస వెతుకుతుంటే ఓ అనవసరునితో అనవసర పరిచయం కలిగింది. అతను నన్ను తన ఇంట్లోకి తీసుకెళ్ళాడు. ఆరురోజులు కాఫీ భోజనం ఇత్యాదులతో నాడబ్బు కర్చుగాకుండానే గౌరవంగా జరిపాడు. పైపెచ్చు తనకారులో తీసుకెళ్ళి హిస్టారికల్ భవనాలన్నీ చూపించాడు సినిమాలతో సహా. నేనెల్తానండీ అంటే యింక రెండు రోజులుండగూడదండి అని కూడా అన్నాడు. ఇప్పటికి శెలవు.


"**Malo Kill** for Malaria" "మలోకిల్" టేబ్లెట్సు

మలేరియా వ్యాధిని మాన్పుటకై రెండు సంవత్సరములు రిసెర్చిచేసి కనిపెట్టబడిన దివ్యౌషధం. క్వైనైన్‌కంటే తీవ్రంగా పనిచేయు క్వైనైన్ కలియని దివ్యౌషధం. నేటి మలేరియా మందులన్నింటిలో మేలైనది. క్వైనైన్‌వలె పనిచేసి- క్వైనైన్‌లోవలె దుర్గుణములు కల్గించని దివ్యౌషధం. 25 టేబ్లెట్స్ రు. 1-0-0.

"నేషనల్ టింక్చర్"

ధారగా ప్రవహించు రక్తాన్ని ఆపుటలో ప్రసిద్ధివహించినది. నొప్పులను, గాయములను కూడా నయముచేయును. ఔన్సు రు. 0-8-0.

స్టాకిస్టు:—భవానీ మెడికల్ స్టోర్సు, మెయిన్‌రోడు, రాజమండ్రి.
శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కురోడు, బెజవాడ.
వెంకటేశ్వర అండ్ కో., అగ్రహారం, గుంటూరు.
శ్రీ సత్యనారాయణ మెడికల్ స్టోర్సు, అమలాపురం.

పాలకొల్లు, సామర్లకోట, కాకినాడ, ఏలూరులలో ఏజంట్లు కావలెను.

వివరములకు :—**R. C. H. SATHAPATHY.** (Chief Manager)
Sathapathi's Research Laboratory.
NAUPADA (Vizag Dist.)